వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 01 డిసెంబర్ 2024

గుహను పరిశీలించిన తహసీల్దారు

కొండాపురం, నవంబరు 30, ప్రభాతవార్త ః

కొండాపురం మండలంలోని ముచ్చుమర్రి శివాలయం సమీపంలోని కొండలో గుహ బయటపడింది. నాలుగు వరుసల రహదారికి మట్టి కోసం జేసీబీలతో కొండను తవ్వుతుండగా ఈ గుహ బయటపడింది. గ్రామస్థులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని ఆసక్తిగా చూశారు. గుహ పొడవుగా, పెద్దగా ఉండడంతో వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కొండాపురం తహసీల్దారు గుర్రప్ప గుహను పరిశీలించారు.

రేపు ప్రజాదర్బార్ కార్యాక్రమానికి మంత్రి మండిపల్లె రాం ప్రసాద్ రెడ్డి రాక

లక్కిరెడ్డిపల్లె,నవంబరు 30, ప్రభాతవార్త

రేపు సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ కార్యాక్రమానికి రాష్ట్ర రోడ్డు రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రామహ్రప్రసాదురెడ్డి హాజరవుతున్నట్లు మండల యువ నాయకుడు మాజి ఎంపిటిసి మధన్మోహన్ తెలిపారు. మం డలంలోని ప్రజలు, రైతులు, తమ సమస్యలు అర్జీలు స్వయంగా మంత్రి చేతులు అందజేసి మీ సమస్యలు పరిస్కరించుకోవచ్చుని ఆయన తెలిపారు. కావున మండలంలోని ప్రజలు, రైతులు ప్రజాదర్బారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీకి పార్కు యోగం లేదా

: వార్డుల్లో ఫాగింగ్ చేయరా?

: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమాచారం ఇవ్వకపోవడంపై చైర్మన్ అభ్యంతరం

: ప్రతిపక్ష వార్డులలో అభివృద్ధి శూన్యం

: సమావేశంలో ధ్వజమెత్తిన కౌన్సిలర్లు

బద్వేలు, నవంబర్ 30 (ప్రభాతవార్త):

బద్వేలు మున్సిపాలిటీ ఏర్పడి 16 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు ఒక్కపార్కు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదని ప్రభుత్వ స్థలాలు ఉన్నా అవి కబ్జాకు గురవుతున్నాయి తప్పవాటిని వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపాలిటీలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ వాటిలో ఒక్కపార్కు కూడా ఏర్పాటు చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఇన్ని సంవత్సరాల పాలనలో చిన్న పార్కు ఏర్పాటు చేయకపోవడం, మన పాలనలో కూడా జరగకపోవడం శోచనీయమని కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో పార్కు ఏర్పాటు చేస్తామని, ఇందుకు సంబంధించి ప్రతిపాధనలు పంపినట్లు కమిషనర్ వివరణ ఇవ్వగా చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఇన్ని స్థలాలు ఉండగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చేయడం ఏమిటని, భవిష్యత్తులో కార్యాలయ భవనాల విస్తరణ జరుగుతుందని అప్పుడు ఇబ్బందులు తప్పవని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిలో మాత్రమే ఏర్పాటు చేయాలని వివరించారు. ఇప్పటికే పార్కుకు సంబంధించిన సామాగ్రి మున్సిపాలిటీకి వచ్చి సంవత్సరాలు గడిచిందని అవి కూడా తుప్పుపట్టే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే పార్కు ఏర్పాటు పై దృష్టిపెట్టాలని కోరారు. వార్డులలో ఇంతవరకు ఫాగింగ్ చేయలేదని, సీజనల్‌వ్యాదులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు నిర్లక్ష్యం వీడాలని కౌన్సిలర్లు సమావేశంలో తెలిపారు. ప్రతి వార్డులో ఫాగింగ్ చేస్తే తప్ప లేకపోతే దోమల వలన విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని పలుమార్లు సమావేశంలో విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రతిపక్షవార్డులో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లే ఇప్పుడు కూడా నిర్లక్ష్యం వహించి అబివృద్ధికి పాటుపడడం లేదని టీడీపీ కౌన్సిలర్లు మండిపడ్డారు. కేవలం సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన నిధులను ఎలా ఖర్చు చేయాలో ప్రతిపాధనల రూపంలో తీర్మాణాలు చేసుకుంటున్నారు తప్ప ప్రజలకు పనులు చేయడం లేదని కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అలాగే స్ట్రీట్‌లైట్ల ఏర్పాటు చేయడం మంచి విషయమే అయినప్పటికీ వాటికి అడ్డంగా కొన్నిచోట్ల హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారని, వాటిని తొలగించాలని కోరారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి సమాచారం ఇవ్వరా : మున్సిపల్ సమావేశం జరుగుతున్నప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమాచారం ఇవ్వాలి కదా ఎందుకు ఇవ్వడం లేదని చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి కమిషనర్ నరసింహారెడ్డిని ప్రశ్నించారు. ఇది సాంప్రదాయం కాదని అజెండాలో కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పంపినట్లు ఎక్కడా చూపలేదని ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అధికారులలో మార్పులు వస్తున్నాయని సరిచూసుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో వారి సలహాలు, సూచనలతో పాటు నిధులు తెచ్చుకునేందుకు కూడా వారి అవసరం ఉంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే అంటే చులకనగా ఉండకూడదని ఇది పక్కా నిర్లక్ష్యమేనని వారు అన్నారు.

అజెండా తీర్మాణాలపై కౌన్సిలర్ల గుసగుసలు : అజెండాలో సమావేశానికి సంబంధించిన తీర్మాణాలు కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. మున్సిపాలిటీ నిధుల కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులను వాడుతున్నట్లు తీర్మాణాలు సమావేశం దృష్టికి తేవడంతో పాటు కొన్ని నిధులు అనవసరంగా దుర్వినియోగం చేస్తున్నారా అనేదానిపై కౌన్సిలర్లు గుసగుసలాడుతున్నారు.పెట్టిన తీర్మాణాలకు సంబంధించిన నిధులు ఎటుపోతున్నాయి. వీటివలన ప్రజలక ఉపయోగమేనా లేక స్వలాభాల కోసం ఏర్పాటు చేశారా అనేదానిపై కౌన్సిలర్లు చర్చించుకుంటున్నారు.

త్వరలో అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, నవంబర్ 30 ప్రభాతవార్త

త్వరలో అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఆవులవాండ్లపల్లె, కావలి వాండ్లపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి నియోజకవర్గంలో ఎంతోమంది అనర్హులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతి తహశీల్దార్ అవసరం లేదు

లంచం అడిగితే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయండి

విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మదనపల్లె తహశీల్దార్ మా నియోజకవర్గంలో అవసరం లేదంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం ఆయన స్వగృహం వద్ద టిడిపి నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె తహశీల్దార్ అర్బన్, రూరల్ మండలంలో పలు అవినీతి కారక్రమాలకు పాల్పడిందన్నారు. తహశీల్దార్ అవినీతిపై ప్రజలు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఏకంగా మాజీ మున్సిపల్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డికి చెందిన 30సెంట్లకు సంబంధించి వన్‌బీ చేసేందుకు తహశీల్దార్ రూ.2లక్షలు డిమాండ్ చేసినట్లు మాజీ ఎమ్మెల్సీ స్వయంగా తనకు ఫోన్‌ద్వారా తెలిపారన్నారు. ఈ విషయమై తాను అసెంబ్లీలో ఉండగానే తహశీల్దార్‌ను విచారించడం జరిగిందన్నారు. అసెంబ్లీ నుంచి మదనపల్లెకు వచ్చిన వెంటనే విఆర్‌ఓలను పిలిపించి గ్రామాల వారీగా విచారించగా తహశీల్దార్ అవినీతి బాగోతాలు కోకోల్లుగా బయట వచ్చాయన్నారు. రైతులకు సంబంధించిన వన్‌బి, ముటేషన్‌కు సంబంధించి భారీగా అవినీతికి పాల్పడిందని విఆర్‌ఓలు వివరించారు. తహశీల్దార్ అవినీతి విషయంపై జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరికి, సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఆమెను సెలువులో వెళ్ళాలని సూచించానన్నారు. అయితే తాను వేధింపులకు గురిచేస్తున్నట్లు తహశీల్దార్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పనిచేసిన చోటల్లా అవినీతి, అక్రమాలే అధికంగా ఉన్నట్లు అధికారుల విచారణలో తేలిందన్నారు. తన నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఏ శాఖ అధికారి అయినా అవినీతికి పాల్పడి లంఛం అడిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 7995699097కు ఫోన్ చేయాలని తెలిపారు. కోళ్ళబైలు, అంకిశెట్టిపల్లి, పొన్నూటిపాలెం, కొండామర్రిపల్లె, బసినికొండ గ్రామాల్లోని పలువురి రైతుల వద్ద తహశీల్దార్ అవినీతికి పాల్పడినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి తహశీల్దార్‌ను సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నాయకులు ఆర్‌జె.వెంకటేష్, సుధాకర్, బాలుస్వామి, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ప్రభాకర్, డైరెక్టర్లు చిన్ని, సర్దార్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ పులిమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశం రసాభాస

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 30 ప్రభాత వార్త :

ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశం రసాభసగా కొనసాగింది. ప్రొద్దుటూరులో నిర్మించిన టిడ్కో ఇళ్ల నిర్మాణాల కూల్చివేత పై ఇరుపక్షాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొని కొద్దిసేపు ఉధృత పరిస్థితులు ఏర్పడ్డాయి. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 32 అంశాలతో కూడిన అజెండాను అధికారులు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. ముందుగా అంశాలను చర్చించడంలో ప్రజావుగా సాగిన సమావేశం ఒక్కసారిగా టిడిపి వైసిపి కౌన్సిల్ సభ్యుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ముందుగా వైసిపి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో చేపట్టిన ప్రాజెక్టు కు సంబంధించిన భూమిలో 3,4,5 సెంట్లు వారీగా విక్రయం చేశారని, చాలామంది ప్రజలు ఉద్యోగులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలం ముగిసినా ఆ ప్రాజెక్టుపై ఎలాంటి పురోగతి లేదన్నారు. కానీ విక్రయదారులు ఆ ప్రాజెక్టు పరిస్థితి ఏ విధంగా ఉందో అని భయాందోళనకు చెందుతున్నారని మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని ఆ ప్రాజెక్టు స్థితిగతులను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. దీంతో కల్పించుకున్న ఎమ్మెల్యే వరద నిరుపేదల కోసం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడితే వాటిని కూల్చడానికి ఎలా మనసొచ్చింది వైసిపి ప్రభుత్వాన్ని కానీ ప్రశ్నించారు. అందుకు మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మొత్తం 4 ఇళ్లకు గాను 300 కిడ్కో ఇల్లు నిర్మాణం చేపట్టారని అవి కూడా తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందని అన్నారు. వాటికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి కష్టతరమైందని గత వైసిపి ప్రభుత్వం తొలగించిందని సమాధానం ఇచ్చారు. అందుకు లబ్ధిదారులకు వారు చెల్లించిన సొమ్మును తిరిగి వారి ఖాతాలలో జమ చేసిందని చెప్పుకొచ్చారు. ఆ లబ్ధిదారులకు జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాకుండా నియోజకవర్గం లో 24 వేల ఇల్లు నిర్మాణం చేపట్టామని అన్నారు ఈ అంశాన్ని కల్పించుకున్న టిడిపి కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం ఎక్కడ చేపట్టారో ప్రజలకు తెలపాలని ఇంతవరకు ఒక్క ఇంటి నిర్మాణం పూర్తి చేయలేదని అన్నారు. వైసీపీ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి మూడు లే అవుట్ లలోని జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం చూపిస్తామని అనగా చూపించాలని కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మహిళా కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి దగ్గరికి దూసుకొని వెళ్లారు. అంతటితో ఒక్కసారిగా సమావేశంలో విద్యుత్ పరిస్థితి ఏర్పడింది. అందుకు ఆగ్రహించిన వైసీపీ కౌన్సిలర్లు ఒక మహిళా కౌన్సిలర్ పై దురుసుగా ప్రవర్తిస్తారా అని ఇరుపక్షాలు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ పరిణామాలను గమనించిన వైసిపి కౌన్సిలర్ లు సమావేశాన్ని బైకాట్ చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవితో పాటు సమావేశ భవనం నుంచి వెళ్ళిపోయారు. అనంతరం ఎమ్మెల్యే వరద సమక్షంలో సమావేశంలో పట్టణంలో సమస్యలపై చర్చించారు. కానీ మున్సిపల్ చైర్ పర్సన్ లేని కారణంగా మిగిలిన అంశాలు కౌన్సిల్ ఆమోదం పొందలేకపోయాయి. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి మరియు ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కౌన్సిలర్ పై దురుసుగా ప్రవర్తించడం బాధాకరం... ..చైర్పర్సన్..

ఒక మహిళా వైసిపి కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పై ఐదో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి దురుసుగా ప్రవర్తించడం బాధాకరమని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి పేర్కొన్నారు. సమావేశ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన మున్సిపల్ సమావేశాలలో ఏనాడూ ఈ పరిస్థితి లేదన్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి కొంతమంది టిడిపికి చెందిన కౌన్సిల్ సభ్యులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. టిడిపి ఎన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మేలు జరగాలన్న సంకల్పంతో వైసిపి కౌన్సిలర్లు సమయమనం పాటిస్తున్నారని అన్నారు మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే సంబంధిత కౌన్సిల్ సభ్యులపై చర్యలు తప్పవని ఆమె తెలిపారు.

అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగించారు

పులివెందుల, నవంబరు 30, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టణంలో విద్యుత్ మీటరు రీడింగ్ పనులు చేస్తున్న తమను అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగించారని, తిరిగి తమకు ఉద్యోగం కల్పించాలని పలువురు మీటరు రీడర్లు శనివారం పులివెందుల విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో డీఈ ప్రసాద్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత 14ఏళ్లుగా విద్యుత్తు మీటరు రీడర్లుగా పనిచేస్తున్నామని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మమ్మల్ని ఉన్న ఫలంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తొలగించారని, తాము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీలకు అతీతంగా కొన్నేళ్లుగా పనిచేస్తున్నామని, నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సుమారు 22 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నామని, అన్యాయం తొలగిస్తే తమ కుటుంబాలు జీవనాధారం లేక ఇబ్బందులు పడతాయని వాపోయారు. మా ఉద్యోగాలు మాకు ఇచ్చేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని వారు కోరారు.

ఆ హైవేలో., ప్రయాణం... డేంజర్..యమ డేంజర్..

రాత్రి వేళల్లో మంగపేట వద్ద ప్రయాణించాలంటే దుమ్ము ధూళి కాలుష్యంతో పెను ప్రమాదాలు

దుమ్ము లేకుండా చర్యలు తీసుకోవాలంటున్న ప్రయాణికులు

ఓబులవారిపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:

కడప చెన్నై ప్రధాన రహదారి మంగంపేట హైవే లో ప్రయాణం ఎమ డేంజర్ అంటున్న ప్రయాణికులు సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రయాణం నరకయాతినేనని అంటూ టూ వీలర్స్ చిన్నచిన్న ఆటోలు ప్రయాణించేవారు ఎవరు ఇబ్బందులకు గురి కావాల్సిందేనని ప్రయాణికులు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకపక్క దుమ్ము ధూళి మరొక ఒక చీకటి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాలు లైటింగ్ తో దారి మొత్తం దుమ్ముదులు కాలుష్యంతో కప్పబడి మొత్తం హైవే రోడ్డు కనిపించకుండా పోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు లైటింగ్ తప్ప మరేమీ కనిపించడం లేదని అదిగా దోబూ సిలాడినట్టు బోసి బోసిగా మబ్బుగా ఉండడంతో పెను ప్రమాదాలు జరిగి తీవ్ర ప్రాణ నష్టం కూడా జరిగింది అయినా కొన్ని వాహనాలు ఢీకొనడంతో మరి కొంతమంది గాయాలు పాలయ్యారు అయిన పలుమార్లు పత్రికలలో వార్తా కథనాలు వచ్చిన సంబంధిత అధికారులు పట్టినట్లు వ్యవహరిస్తున్నారు ఇక్కడ రైజింగ్ వ్యాపారులు మిల్లులు యజమానులు అధికంగా ట్రాన్స్పోర్ట్ చేయడంతో అలాగే ముగ్గురై సరఫరా చేయడం వల్ల ప్రతినిత్యం వాహనాలు పెరగడంతో దుమ్ము కాలుష్యం ఎక్కువై ప్రమాదాలకు నిలయాలుగా ఎక్కడ పావురాలు అక్కడే ఉన్నాయి అయితే రాత్రివేళ ప్రయాణించాలంటే మంగంపేట వద్ద బొమ్మ వరం క్రాస్ వద్ద ముప్పు తిప్పలు పడాల్సిందేనని ప్రయాణికులు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఏపీ ఎండిసి అధికారులు పల్వరైజింగ్ బిల్లులు యజమానులతో సమావేశం రోడ్డుపైన దుమ్ము లేకుండా క్లీన్ చేయించాలని అలాగే రాత్రి వేళల్లో నీటిని చెల్లించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అటు ప్రజలు ఇటు ప్రయాణికులు కోరుతున్నారు.

పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తులు సమర్పించాలి

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, నవంబరు 30: ప్రభాతవార్త:

పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు వెంటనే దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా కొత్తగా ఇల్లు మంజూరు కొరకు లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు బుక్కు, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను సంబంధిత హౌసింగ్ కార్యాలయాలలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ ఏఈలు, డిఇలు పాల్గొన్నారు.

కార్తీకమాసం చివరి శనివారం ప్రత్యేక తైలాభిషేకం

గోపవరం ,నవంబర్30 (ప్రభాతవార్త):



మండలంలోని వల్లెలవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం చివరి శనివారం సందర్భంగా ఆలయపూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి నువ్వుల నూనెతో ప్రత్యేక తైలాభిషేకం చేయడంతోపాటు స్వామివారి నిజరూప అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. స్వామివారి నిజరూప దర్శన భాగ్యం తమకు కలిగినందుకు ఎంతో సంతోషించారు. స్వామి వారిని దర్శించుకున్న తమకు మనశ్శాంతిగా ఉండడంతో పాటు పాడిపంటలు, అలాగే అనుకున్న ఫలితాలు వస్తున్నాయని పలువురు భక్తులు పేర్కొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్‌పై కేసు నమోదు

బద్వేలు , నవంబర్ 30 (ప్రభాతవార్త):

మున్సిపల్ వైస్‌చైర్మన్ యర్రగొళ్ల గోపాలస్వామిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మున్సిపాలిటీలోని చెన్నంపల్లె విద్యానగర్ సమీపంలో ఎస్సీల భూములు ఆక్రమించారని రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు బద్వేలు పోలీసులు కేసు నమోదు చేశారు. భూ ఆక్రమణలపై ఎస్సీ భూములు ఉన్నాయని, డిఎస్పీ విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భోజనం నాణ్యతలో రాజీ పడొద్దు

పులివెందుల రూరల్, నవంబరు 30, ప్రభాతవార్త ః

పాఠశాల విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఇస్లాంపురంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం ఎలా ఉందన్న విషయాన్ని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకొన్న టిడిపి శ్రేణులు

మండల సమావేశాన్ని అడ్డుకొన్న దృశ్యం

ములకలచెరువు, నవంబర్ 30 ప్రభాతవార్త :

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశ్యాన్ని జరగనీయకుండా టిడిపి శ్రేణులు అడ్డుకొన్నారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ముందు బైఠాయించారు. దీంతో మండల అభివృద్ధి అధికారి హరినారాయణ ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరవుతారని కొంత సమయాన్ని కేటాయించారు. అయితే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఎవరూ నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడంతో కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ విషయంపై స్థానిక విలేకర్లు ఎంపిడిఓ హరి నారాయణ వివరణ కోరగా నిర్ణీత సమయానికి ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడంతో కోరంలేక సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. సమావేశాన్ని 15రోజుల్లోగా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఉపాధిహామీ పనులపై పర్యవేక్షణ

రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

ములకలచెరువు, నవంబర్ 30 ప్రభాతవార్త :

ములకలచెరువు మండల నాయనిచెరువుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులపై శనివారం అధికారులు తనిఖీ నిర్వహించారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి బిల్లులు చెల్లించిన పనులకు రికార్డులను తనిఖీ చేసి రైతులను విచారించడం జరిగింది. రెండురోజుల తరువాత జరిగే బహిరంగ సభవేధికలో వివరాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్యా, జనార్ధన్‌రెడ్డి, ఎంపిటిసి, వెంకట్రామిరెడ్డి, ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మారెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, నవంబర్ 30 ప్రభాతవార్త :

జిల్లాలోని రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లెలో వెలిసిన మారెమ్మ ఆలయంలో కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా అమ్మవారికి పలు రకాల పుష్పాలతో అలంకరణచేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

రామసముద్రం, నవంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీలోని చెంబకూరులోని ఎంపిపి పాఠశాలలో 26ఏళ్ళ పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసిన ఉత్తమ ఉపాధ్యాయులు దివాకర్. ఉపాధ్యాయ సంఘానికి కూడా విశేష సేవలు అందించిన టీచర్‌కు ఉత్తమ ఉపాధ్యాయునికిగా రావడం సంతోషం, అదే విధంగా పదవీవిరమణ సన్మాన కార్యక్రమం శ్రీవాసవీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కురబలకోటలో పెన్షన్లు పంపిణీ

కురబలకోట, నవంబర్ 30 ప్రభాతవార్త :

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వంపాలన సాగిస్తోందని తంబళ్లపల్లె టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం కూటమి నాయకులు అధికారులతో కలసి కురబలకోట మండలం అంగళ్ళులో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేశారు. అవ్వాతాతల కళ్ళల్లో ఆనందం కోసం ఒకటో తేది సెలవు కావడంతో ఒక్కరోజు ముందే ఫించన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలిపారు.

శ్రీసంతాన వేణుగోపాల్‌స్వామికి పూజావస్తువులు వితరణ

కురబలకోట, నవంబర్ 30 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం తెట్టు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయానికి చెక్క రఘుపతి, తేజ, ప్రసాద్‌లు కలసి పూజా వస్తువులు వితరణ చేశారు. ఈ మేరకు శనివారం ఆలయంలో ప్రత్యేకంగా స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పూజారికి వెండి దీపాలు, పళ్ళెం, కలిశం చెంబులను అందజేశారు.

పుల్లంపేటలో వర్షం

పుల్లంపేట :నవంబర్ 30 ప్రభాతవార్త:

మండలంలో శనివారం ఉదయం నుంచి ఏకదాటిగా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా పుల్లంగేరు శనివారం సాయంత్రం వరకు సాగలేదు. ఈ వర్షానికి పుల్లంగేరు వస్తుందా రాదా అని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఎన్నో మార్లు తుఫాన్లు వచ్చినా పుల్లం గేరు మాత్రం సాగలేదు. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తుఫానుతో అయినా వర్షం సమృద్ధిగా పడితే రైతులకు ఉపయోగపడుతుంది కానీ అలాకాకుండా పుల్లంగేరు సాగకపోతే మండలంలో పుల్లంగేరు పరివాహ ప్రాంతంలో కరువు ప్రాంతంగా మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బోరు బావుల్లో నీరు తగ్గిపోయి ఉద్యానవన పంటలు కాస్త దెబ్బతిన్న పరిస్థితుల్లో ఈ వర్షం కొంతవరకు ఊరట ఇచ్చిన దీర్ఘకాలికంగా పుల్లం గేరు రాకపోతే కరువు ప్రాంతంగా మిగిలిపోతుంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోయినప్పుడు మండలంలోని బావికాడ పల్లె, తిప్పాయపల్లె పంచాయతీలో సమృద్ధిగా బోరు బావుల నుంచి నీరు లభిచేది .ప్రస్తుతం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం వల్ల ఈ ప్రాంతంలో కూడా కొంతవరకు బోరు బావుల్లో నీరు తగ్గిపోవడం జరుగుతుంది. దాంతో అక్కడ కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో పెన్షన్లు 96 శాతం పంపిణీ పూర్తి

పీలేరు, నవంబరు 30 ప్రభాతవార్తః

మండలంలో శనివారం 96 శాతం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తైనట్లు ఎంపీడీఓ శివశంకర్ తెలిపారు. మండలంలోని 15 పంచాయతీల పరిధిలో మొత్తం 9748 సామాజిక పెన్షన్ల లబ్దిదారులు ఉండగా వారిలో శనివారం 9280 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 96 శాతం పంపిణీ ప్రక్రియల పూర్తి చేసినట్లు ఎంపీడీఓ అన్నారు. మిగిలిన నాలుగు శాతం పెన్షన్లు పంపిణీ కూడా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. డిసెంబరు 01 ఆదివారం సెలవుదినం కావడంతో నవంబరు 30నే పెన్షన్లు పంపిణీ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులు ద్వారా ఒక్కరోజు ముందుగానే లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

సిద్ధవటం, నవంబర్ 30, ప్రభాతవార్త:

సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమం వేకువ జామునే అర్హులైన పెన్షన్ దారులకు వారి గృహానికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుకే సాధ్యపడుతుందని రాష్ట్రంలో అమరావతి అభివృద్ధిలో పరుగులు పెడుతుందని గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు అని చెప్పి ప్రాంతాలవారిగా చిచ్చు పెట్టిన ఘనత ప్రజలు అందరూ గమనించాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలకే ప్రభుత్వంపై బురద చల్లడం వైకాపా నాయకులకు తగదని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని పెన్షన్ కార్యక్రమంలో ఒక బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులచే పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, బాలినేని సుబ్బరాయుడు వీఆర్వో శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

సిద్ధవటం, నవంబర్ 30, ప్రభాకర్‌వార్త:

సిద్ధవటం మండలం టక్కోలి గ్రామ హరిజనవాడలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీఆర్వో పెన్షన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీలో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని డిసెంబర్ నెలకు సంబంధించి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ డబ్బులు ఒకరోజు ముందుగానే శనివారం 30వ తారీఖున ఇవ్వడం పై ప్రజలు పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.

టిడిపి సభ్యత నమోదు

సిద్ధవటం, నవంబర్ 29, ప్రభాతవార్త:

సిద్ధవటం మండలం, మాచుపల్లి గ్రామం, శాంతినగర్, ఉక్కాయ పల్లెతదితర ప్రాంతాలలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ నేత మల్లు వెంకట సుబ్బారెడ్డి శనివారం మాట్లాడుతూ వర్షానికి సైతం లెక్కచేయకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతూ అమరావతి నిర్మాణానికి నాంది పలికాడని ఏపీ వైపు అన్ని రాష్ట్రాలు చూస్తున్నాయని చంద్రబాబు నాయుడు ఒక విజన్ గల రాష్ట్ర ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. రాజంపేట నియోజకవర్గ స్థాయిలో నమోదు కార్యక్రమాలు ఇంత గొప్పగా జరగడం కార్యకర్తల కృషి మరవలేని విషయం అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల దార్శనికుడు చంద్రబాబు

తంబళ్లపల్లె నవంబర్ 30 ప్రభాతవార్త ః

రాష్ట్రంలో నాటికి నేటికి నిరుపేదల సంక్షేమ పథకాల సృష్టికర్త,దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే నని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ప్రశంసించారు. శనివారం తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సెక్స్ పథకాల అమలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం ఓ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్‌లు పూర్తి సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. నాటి అవినీతి వైకాపా ప్రభుత్వం అంతమొంది నేడు మన మంచి ప్రభుత్వంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం కార్యకర్త సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరించడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదులో చొరవచూపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మహిళా నేత సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, కురబలకోట మండల అధ్యక్షుడు సురేంద్ర, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి తులసీదర్ నాయుడు, రఘునాథ రెడ్డి, శివరాం, శ్రీనివాసులరెడ్డి, కృష్ణమూర్తి, ఆనంద్,ఆదిరెడ్డి, వెంకటరమణ, నారాయణరెడ్డి, మంజునాథ్ రెడ్డి, గంగుల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మారప్ప, ఏపీఎం గంగాధర్, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక వైపు వర్షం మరో వైపు కుక్కల భయం

బయటికి రావాలంటే భయపడుతున్న జనం... చర్యలు మరిచిన మున్సిపాలిటీ శాఖ

రాజంపేట,నవంబర్ 30,ప్రభాత వార్త :

గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా తేలికపాటి వర్షం కురుస్తూనే ఉంది. ఈ వర్షంతో ద్వి చక్ర వాహనాల్లో బయటికి రావాలంటే పట్టణ వాసులు బెంబేలెత్తి పోతున్నారు. అలా అని కాలినడకన రోడ్లు పైకి రావాలంటే ఎక్కడ కుక్కలు కరుస్తాయోనని భయపడుతున్న పరిస్థితి వీధుల్లోకి వస్తే ఎక్కడ పడితే అక్కడ కుక్కలు గుంపులు, గుంపులగా ఉండి రోడ్డు పై వచ్చే పోయే పిల్లలు, పెద్దలను కరుస్తున్నాయి. దీంతో రాజంపేట పట్టణంలోని ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారు. వీటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన మున్సిపాలిటీ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుంది. ఇప్పటికే రాజంపేట పట్టణంలో అనేక మంది పిల్లలు, పెద్దలను కుక్కలు కరిచిన దాఖలాలు ఉన్నాయి. ఇవి పట్టణంలోని బస్టాండు, ఆర్‌యస్‌రోడ్డు మొదలు కొని అన్ని వీధుల్లోనూ గుంపులు, గుంపులుగా చేరి వీధుల్లో వచ్చి పోయే వారిని కరుస్తున్నట్లు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. మరీ శనివారం రోజైతే రోడ్డు పై ఉన్న కుక్కలను చూసి ఆటోల్లోనూ, ద్విచక్ర వాహనాల్లో వెళ్లే ప్రజలు కూడా వారి అవసరాల నిమిత్తం మందులకు, ఆసుపత్రులకు దుఖాణాలకు వెళ్లాలంటే కూడా వాటి గుంపును చూసి భయపడి దూరంగా నిలబెట్టుకొనే పరిస్థితి దీనికి తోడు శనివారం ఒక వైపు వర్షం పడుతుంటే మరోవైపు కుక్కలు ఎక్కడ పడితే అక్కడ రోడ్ల పై గుంపులు గుంపులుగా ఉన్నాయి. వీటిని తోలాలంటే భయం వాటి పక్క నుంచి వెళ్లాలంటే ఇంకా భయంగా ప్రజలు భయ భ్రాంతులతో వెళ్లాల్సిన పరిస్థితి పగలు పనిస్థితే ఇలా ఉంటే రాత్రుల్లో మరీ ఇళ్లలో నుంచి వీధుల్లోనికి రావాలంటే కుక్కలతో భయపడాల్సిందే రాత్రి 8 గంటలు అయితే చాలు ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు అధికంగా

కనిపిస్తున్నాయి. మరీ ఇవి చిన్న పిల్లలను చూస్తే మీద పడి కరిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు రైల్వే కోడూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లె, నందలూరు, వీరబల్లి ప్రాంతాల్లో కూడా పాఠశాలలకు వెళ్లే పిల్లలను దారిన వెళ్లే వృద్ధులను కూడా చీల్చి చెండాడి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలు కూడా లేకపోలేదు. వీటికి తోడు మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వాసుపత్రుల్లో కుక్క కాటులకు సూదులు కూడా లేవని చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో కుక్క కాటుకు గురైన వారు రాజంపేట పట్టణంలోనే ఏరియా ఆసుపత్రికి వచ్చి సూదులు వేయించుకొనే పరిస్థితి మున్సిపాలిటీ, పంచాయితీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కుక్కల దాడుల నుంచి ప్రజలను రక్షించాలని పల్లెలు, పట్టణ వాసులు కోరుతున్నారు.

మహిళలకు ఉచిత న్యాయం పొందే అవకాశం ఉంది

చిట్వేలి,నవంబర్ 30, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం మహిళలకు అన్నిరంగాలలో సమాన హక్కులతో పాటు ఉచిత న్యాయ సహాయం పోందే అవకాశము కల్పించిందని రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. శనివారం మండల ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన ఖిమహిళా న్యాయ విజ్ఞానఖి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డాక్టర్ శంకర్ మాట్లాడుతూ మహిళలకి చట్టపరంగా ఉన్న హక్కులు కుటుంబ విలువల గురించి క్లుప్తంగా వివరించారు, మన సంస్క్ృతి సంప్రదాయలు పిల్లలకు తెలిపితే చాలవరకు విడాకుల సమస్యలు రావన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడంతో తమకు చట్టంపై అవగాహన కలుగుతుందని పాల్గొన్న మహిళలు అభిప్రాయం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్, ఎమ్మార్వో మోహన్ కృష్ణ,ఎస్సై రఘురాం, న్యాయవాదులు శ్రీనివాసులు,వి.వి.రమణ, పిఓపిఆర్డి శివకుమార్,ఏపీఎం చంద్రకళ, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ఖాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలం సీతానగరం సమీపంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. వివరాల్లోకి వెళితే..ఖాజీపేట మండల పరిధిలోని కూనవారి పల్లె గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి అనే రైతు దినచర్యలో భాగంగా పశువులను మేపుకునేందుకు వెళుతుండగా సీతానగర సమీపంలో గల సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ న్యూట్రల్ వైరు తగిలి గేదె విద్యుత్ ఘాతానికి గురి అయి కొట్టుమిట్టాడుతుండగా యజమాని గేదెని పక్కకి లాగాలని యత్నించడంతో యజమాని కూడ విద్యుత్ ఘాతానికి గురై కింద పడ్డాడు. గేదే మృతి చెందగా యజమానికి ఏమి కాలేదు. కళ్లెదుట జీవనాధారం అయిన డెబ్బై అయిదు వేల రూపాయలు విలువ అయిన గేదెను కోల్పోయానని యజమాని కన్నీరు మున్నీరయ్యాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇలా జరిగిందని వాపోయాడు. క్షేత్ర స్థాయిలో జెఎల్‌యం గ్రేడ్-2 భాస్కర్ రెడ్డి మినహా మరే లైన్ మెన్ అందుబాటులో ఉండరని క్షేత్రస్థాయిలో పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫెంగల్ తుఫాన్‌తో రైతుల్లో ఆందోళన

దువ్వూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గతరెండు రోజులుగా వాతావరణ పరిస్థితులు మారడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం వాయుగుండాన్ని ప్రభుత్వం ఫెంగల్ తుఫానుగా నామకరణం చేసింది. వాయుగుండ ప్రభావంతో శనివారం అక్కడక్కడ తుంపర వర్షం కురిసింది. ప్రస్తుతం వాతావరణం మబ్బుగా ఉండటం చలిగా ఉండటంతో అన్ని పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ముఖ్యంగా వరి పంట పొట్ట దశలో ఉన్నందున వాతావరణం చల్లగా ఉండటంతో దోమపాటు వచ్చే అవకాశం ఉందని రైతులు తెలిపారు. అలాగే ఎక్కువగా వర్షం పడితే వరి పంట నేలవారిపోతుందన్నారు. మినుము, కేపీ ఉల్లి పంటలు కూడ ఈ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితుల వల్ల జాగ్రత్తగా ఉండాలని వరి కోతలు 2, 3 రోజులు వాయిదా వేసుకోవాలని, పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు అందజేస్తామని పేర్కొన్నారు.

అద్భుత శిల్ప సౌందర్యం పుష్పగిరి సొంతం

ప్రముఖ అధ్యాత్మిక వక్త నండూరి శ్రీనివాస్

ఖాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:

అద్భుత శిల్ప సౌందర్యం పుష్పగిరి సొంతమని ప్రముఖ అధ్యాత్మిక వేత్త, వచన వక్త, యూ ట్యూబర్ నండూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన ఇంటాక్ ఆధ్వర్యంలో ఖాజీపేటకి 5కిలో మీటర్ల దూరంలో వల్లూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశిగా పేరుగాంచిన పుష్పగిరిని సందర్శించారు. నండూరి మొదట పుష్పగిరిలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని, ఆ తర్వాత వైద్యనాధ స్వామి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పుష్పగిరిలోని దేవాలయాలపై శిల్పాలు చెక్కారని తెలిపారు. గోపురాలపై కొద్దిపాటి స్థలాన్ని కూడ విడవకుండా శిల్పాలు చెక్కడం అద్భుతం అన్నారు. రామాయణ, మహాభారత ఇతివృత్తాలను తెలిపే శిల్పాలను ఒక శిల్పం తర్వాత మరొక శిల్పం అనుసంధానించుకుంటూ చరిత్రను తెలియజేసే విధంగా ఆనాడు శిల్పులు మహాద్భుతంగా చెక్కారని వారికి శిరస్సు వంచి అభినందనలు తెలిపుతున్నామని ఆయన తన భావాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు. శివ పరివారం, దశావతారం, అష్టదిక్పాలకుల అందరి వాహణాలతో శిల్పాలను అందంగా చెక్కారని నండూరి వివరించారు. తన తదుపరి సందర్శణ త్వరలో మరళా ఒకసారి చేస్తానని చెప్పారు. ఆలయాల సందర్శణ ద్వారా సనాతన ధర్మాన్ని, హిందూ తత్వాన్ని, పుష్పగిరి ఔనత్యాన్ని తన సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి గిరి ప్రదక్షణ ధఱ్ఱ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు శ్రీ సట్టి భారవి, కడప పట్టణ ఇంటాక్ సభ్యులు కడిమెల్ల రాఘవేంద్ర వర్మ, తులసీశ్వర్ రెడ్డి, భాకరాపురం ఈశ్వర్ రెడ్డి, ఉదయ్, ప్రసాద్, సత్యనారాయణ, గాంధి, శ్రీనివాసమూర్తి, రమేష్, బాలాజి, కొండారెడ్డి, శ్రీను, అంజి, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించిన ఎంపీ

పులివెందుల రూరల్, నవంబరు 30, ప్రభాతవార్త ః

సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల ఎస్సీ కాలనీలో దాదాపుగా రూ.3.50లక్షల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయని, వీటిని చెల్లించాలంటూ విద్యుత్‌శాఖ అధికారులు కరెంటు సరఫరా నిలిపివేశారు. దీంతో రెండు రోజులుగా ఎస్సీ కాలనీవాసులు అంధకారంలో గడిపారు. ఈ విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విద్యుత్ బకాయిలు రూ.3.50లక్షలు తన సొంత డబ్బులు చెల్లించి విద్యుత్ సరఫరా పునరుద్ధరింపచేశారు. దీంతో ఎంపీ చేసిన సాయంతో ఎస్సీ కాలనీలో వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ చల్లనిదొర

పెండ్లిమర్రి, నవంబరు 30, ప్రభాతవార్త ః

పెండ్లిమర్రి మండల పరిధిలోని రౌడీషీటర్లకు సీఐ చల్లనిదొర కౌన్సెలింగ్ ఇచ్చారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్లతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవించాలని, పిల్లల జీవితాలను దృష్టిలో పెట్టుకుని ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తేవాలని తెలిపారు. త్వరలో జరగబోయే వాటర్‌షెడ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

మండలంలో 97శాతం పింఛన్లు పంపిణీ

దువ్వూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం 97శాతం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. దువ్వూరు మండలంలో 7274 మంది పింఛన్ దారులు ఉండగా 7062 మందికి పంపిణీ చేశామన్నారు. ఇంకా 212మందికి పంపిణీ చేయవలసి ఉందని వీరికి సోమవారం పంపిణీ చేస్తామన్నారు. మండలంలో పింఛన్ల పంపిణీకి 15గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని వినియోగించినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో జిల్లాలో 3వ స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

అర్హులకు న్యాయం చేయండి

బద్వేలు ,నవంబర్30 (ప్రభాతవార్త):

మున్సిపాలిటీలోని ఐలమ్మ కాలనీలోని ఎస్సీల ఇల్లుకూర్చారని తమపై దళిత సంఘం నాయకుడు అవాస్తవ ప్రకటన విడుదల చేశారని, తాము నిజమైన అర్హులమని గుల్జార్, హబీబున్నాసా, షాషినాలు తెలిపారు. చెన్నంపల్లె సర్వేనెంబరు 1580 సర్వేనెంబరు315లో ఉన్న ప్లాట్లు తమదని ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారణలున్నాయని, అవతలి వారు సరైన ఆధారాలు లేకపోయినా తమపై లేనిపోనిఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. అధికారులు విచారించి అర్హులమైన తమకు న్యాయ

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

చిన్నమండెం నవంబర్ 30ప్రభాతవార్త:

మండలంలోని మోడల్ స్కూల్ లో శనివారం ముందస్తు " ఏయిడ్స్ డే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి రాధిక విద్యార్థులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధం, ఆపరిశుద్ధ రక్తదానం, సిరంజులు వినియోగం వలనే ఏయిడ్స్ వ్యాది సంక్రమిస్తుందని దీనికి నివారణే మార్గం కానీ చికిత్స లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ధర్మారెడ్డి, రిసోర్స్ పర్సన్ లు శివ, చంద్రశేఖర్ రెడ్డి,,ప్రిన్సిపాల్ నరసింహులు,యన్ యస్ యస్ పీఓ నాగనవిన్ కుమార్, సుబ్బారాయుడు, రవిశంకర్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కవితా పితామహుడు గురజాడ వర్ధంతి

వాల్మీకిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:

అభ్యుదయ తెలుగు కవితా పితామహుడు గురజాడ అప్పారావు వర్ధంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ అంటరాని తనం, కన్యాశుల్కం, బాల్య వివాహం, మూఢనమ్మకాలు వంటి దురాచారాలపై తన రచనల ద్వారా పోరాటం చేసిన సాహితీకారుడు గురజాడ అన్నారు. 19వ శాతాబ్దంలోను, 20వ శాతాబ్దంలో ఆయన చేసిన రచనలు ఈ నాటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రెడ్డెప్ప రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ బాబు, యుగంధర్, దామోదరం, సువర్ణాదేవి, సరిత, రమాదేవి, మునిరాజ, సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో

టీ సుండుపల్లి, నవంబర్30, ప్రభాతవార్త:

మండలం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వరుసగా ఆరవనేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సచివాలయం సిబ్బంది కలిసి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ఒకే నెలలో రెండవ సారి పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని, ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు

సుండుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:



సుండుపల్లి మండలం అయ్యప్ప స్వామి మాలదారులకు స్థానిక సుండుపల్లి రాయచోటి రోడ్డు నందు హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎస్ ఎస్ ఎస్ ఫుడ్ ప్రొడక్షన్ నందు అయ్యప్ప స్వామి మాలాదారులకు శనివారం సయ్యద్ మస్తాన్ మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలలు ధరించిన భక్తులకు మధ్యాహ్న బిచ్చ ఏర్పాటు చేయించడం ఆనవాయితీగా వస్తున్నదని అందులో భాగంగానే ఈరోజు కూడా అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న బిచ్చ ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రపరెడ్డి అజయ్‌రెడ్డి, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

తుఫాన్ వలన వర్షాలు కురిసే అవకాశం

మైదుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:

రైతు సోదరులకు విజ్ఞప్తి ఫెంగల్ తుఫాను వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతు సోదరులు వరి కోతలను మూడు రోజులు వాయిదా వేయవలెను. ఎవరైనా కోసి ఉన్నచో టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచవలెను అధిక వర్షం వల్ల నిలబడిన నీటిని మురుగు కాలువలు ఏర్పాటు చేసుకొని వెంటనే పొలం నుండి బయటికి పంపించాలి.ఒకవేళ తడిచిన వర్షానికి మొలకలు రాకుండా ఏపంటకైనా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయవలెను. తుఫాన్ తర్వాత తెగుళ్లు సంభవించకుండా ట్రై సైక్లోజోల్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. మైదుకూరు మండల వ్యవసాయ అధికారి పసల ప్రసన్న పేర్కొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

యర్రగుంట్ల నవంబర్ 30 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలల నుండి రావాల్సిన బిల్లులు, పాఠశాలలోని ఆయాలకు గత నాలుగు నుండి రావలసిన జీతాలు విడుదల చేయాలని సోమవారం ధర్నా చేపడుతున్నట్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చాంద్ర భాష శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మధ్యాహ్నం భోజనం కార్మికులకు పదివేల రూపాయలు పాఠశాలల్లోని ఆయాలకు 11 వేల రూపాయలు పెంచుతామని హామీలు ఇచ్చి అందలమెక్కిన తరువాత వాటి ఊసే లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయిన మొద్దు ప్రభుత్వాన్ని, మన కార్మికుల ఆకలికేకలతో ప్రభుత్వానికి చలనం వచ్చేటట్లు చేద్దాం రండి అని పిలుపునిచ్చారు. ఈఎస్ఐ ,పీఫ్ వంటి పని భద్రత కల్పించాలని డిమాండ్లతో కలెక్టరేట్ వద్దకు ధర్నాకు వెళుతున్నట్టు చాంద్ భాషా తెలిపారు.

పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న భానుగోపాల్ రాజు

వీరబల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:

మండలంలోని ఓదివీడు గ్రామం కస్పా నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు ఎం.భానుగోపాల్ రాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం వచ్చినందున పింఛన్ 30వ తేదీ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రతి అవ్వ తాత ముఖంలో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదివీడు గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్రామ రాజు, బూతు కన్వీనర్లు సుధాకర్,సిద్దిరాజు, సిఎం రాజు, రామచంద్రయ్య, చలపతి, గాలి శీను, సాయి, మహేశ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పరు ఢీకొనడంతో ఉపాధ్యాయుడి మృతి

ఎర్రగుంట్ల నవంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోట్లదుత్తి నడిగడ్డ శివాలయం వద్ద టిప్పర్ ఢీకొనడంతో డాక్టర్ మల్లికార్జున రాజు (41) మృతి చెందారు. మృతుడు ప్రొద్దుటూరు రాజరాజేశ్వరి నగర్‌లో నివాసం ఉంటూ ఎర్రగుంట్ల డిగ్రీ కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. మృతునికి ఇద్దరు సంతానం కలరు.

పింఛన్లు ప్రజలకు ఎంతో ప్రయోజనకరం

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన పంపిణీ చేసే సామాజిక పెన్షన్లు ప్రజలకు ఎంతో ప్రయోజనం కరంగా ఉందని టిడిపి నాయకులు అన్నారు శనివారం ఈనెల సామాజిక పింఛన్లను 30వ తేదీన నే పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో 26వ వార్డు టిడిపి నాయకులు తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు

ద్విచక్ర వాహనాలు చోరీ దొంగ అరెస్ట్

మదనపల్లి క్రైమ్, నవంబర్ 30 ప్రభాతవార్త.

మదనపల్లెలో బైకులను చోరీ చేస్తున్న దొంగను అరెస్టు చేసినట్లు మదనపల్లె 1టౌన్ సీఐ ఎరిసావల్లి తెలిపారు. పట్టణంలోని నెహ్రూ వీధిలో కాపురం ఉండే సయ్యద్ బాబుసాహెబ్ కొడుకు సయ్యద్ అష్టల్(48) స్థానిక బెంగళూరు బస్టాండ్ సమీపంలో ఉన్న ఉర్దూ హై స్కూల్ వద్ద చెప్పుల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతను పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ చేసి విక్రయిస్తున్నాడు. ఇటీవల స్థానికంగా బైకు దొంగలుస్తూ వన్ టౌన్ పోలీసులకు పట్టుబడ్డాడు. విచారణలో మొత్తం ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం నిన్నటి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

మెగా పేరెంట్ టీచర్ మీట్ విజయవంతం చేయాలి

పీలేరు నవంబర్ 30 ప్రభాతవార్త ః

విద్య, పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీట్ (పిటిఎం) విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. సుబ్రమణ్యం తెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పీలేరు పట్టణం, కోటపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై, డిసెంబర్ 7న జరగనున్న మెగా పేరెంట్ టీచర్ మీట్ పై కీలక సూచనలు సలహాలు చేశారు. ఈ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు కీలకంగా ఉండాలని, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మలుపు కావాలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సమావేశాల్లో తల్లిదండ్రుల అభిప్రాయాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, విద్యారంగంలో ప్రోత్సాహం కలిగించేలా అతిథులు విద్యార్థులతో మాట్లాడేలా చూడాలని చెప్పారు. అనంతరం డిఈఓ స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సమావేశం విజయవంతం అయ్యేందుకు ఎంఈఓలు, సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో కోటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకరయ్య, పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, బి. పద్మావతమ్మ, సీ.ఆర్.పిలు జలకనూరి మురళీధర్ రాజు, మాధవి, అశోక్, నాగరాజు, డీఈఓ క్యాంప్ క్లర్క్ హబీబ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

అట్లూరు నవంబర్ 30 ప్రభాత వార్త :

మండలంలోని గ్రామాల వారిగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో భాస్కర్ బాబులు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం అట్లూరు స్థానిక శ్రీ శక్తి కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షురాలు ఎంపీపీ రమాదేవి హాజరై సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల వారిగా ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కలిసి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అధికారులు శాఖల వారీగా సమావేశంలో అజెండాలపై చర్చించారు. మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కామసముద్రం గ్రామ పంచాయతీలోని అరుంధతి వాడ, పిచ్చుకుంట వాడ, ఎస్టీ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలకు సుమారు 100 కుటుంబాలు పైన నివసిస్తున్న ఆయా కాలనీలకు 104 వాహనం వచ్చేదని ఆయా గ్రామాలకు విద్యుత్ లైన్లు అడ్డంగా ఉన్నాయి అని వచ్చేవారు కాదు. ఇప్పుడు విద్యుత్ లైన్లు మరమ్మతులు చేయడం ద్వారా గ్రామాలకు 104 వాహనం వచ్చే విధంగా చూడాలని సభ సదృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చిన్న, లక్ష్మీదేవి, బుర్రి నిర్మల, కో ఆప్షన్ సభ్యులు మాబు, సర్పంచులు ఆర్వి సుబ్బారెడ్డి, గంగమ్మ, రమణ, సుబ్బయ్య, సిహెచ్ ఓ మురళీకృష్ణ, ఏపీవో జై చంద్ర, వెలుగు సిబ్బంది సుబ్బరాయుడు, నాగరాజు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు అన్వర్ హాలు సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతపల్లి రమణ జయచంద్ర యాదవ్ ప్రసాద్ బంగి శివ యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి రామయ్య గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు బిసి నాయకులు రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతి సభ

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో గురజాడ వర్ధంతి సభ జరిగింది. ఆధునిక తెలుగు సాహిత్య వైతాళికుడిగా, సంఘసంస్కర్తగా గురజాడ అప్పారావు కృషి నేటికీ ఆదర్శప్రాయమైనదని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుందన్న ఆయన, మహిళలను అణచివేసే ఎన్నో దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ, బాల్యవివాహాలను నిరసిస్తూ మహిళల పక్షాన నిలిచారు. ఆయన సర్వమానవ సమానత్వాన్ని కాంక్షించారని, మతములన్నీ మాసిపోతాయని, మానవత్వమే నిలుస్తుందని ఆయన ఎంతో భవిష్యదాశను వెలుబుచ్చారని అన్నారు. గురజాడ గొప్ప హేతువాది అని, వందేళ్లకు పూర్వం జీవించిన ఆయన నేటి సమాజంలో ఎంతో మంది కన్నా ముందుచూపుతో ఆలోచించారని వారు అన్నారు. దేశమంటే మట్టికాదు, దేశమంటే మనుషులోయ్ అంటూ అసలైన దేశభక్తిని చాటారని, ఆయన భావాలను యువతరం, మహిళలు, ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నుండి ముంతాజ్, వెంకట సుబ్బమ్మ, సర్వేశ్వరమ్మ, రాములమ్మ, రాయలసీమ విద్యార్థి శక్తి నుండి హరిత, రాయలసీమ మహిళా శక్తి నుండి లక్ష్మిదేవి, చైతన్య మహిళా సంఘం నుండి పద్మ, విరసం వరలక్ష్మి, ఇన్నర్ వీల్ నుండి ఉషారాణి మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీ 46 లక్షలు పన్ను చెల్లించకపోతే అధికారులు ఏం చేస్తున్నారు?

టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షుడు శివ

రాజంపేట అర్బన్ ,నవంబర్ 30 ప్రభాతవార్త

గత ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకే నష్టం చేస్తున్న అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం పన్ను చెల్లించకపోతే అధికారులు ఏం చేస్తున్నారని, సామాన్యులకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలీస్ శివకుమార్ ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చినా స్పందించకుంటే ప్రభుత్వ అధికారులు చూస్తూ ఊరుకుంటారా ప్రశ్నించారు.సామాన్యులు ఇలాగే వ్యవహరిస్తే ఊరుకుంటారా అని అన్నారు. దాదాపు 46 లక్షల పైచిలుకు పన్నులు ఉన్నాయని నోటీసు చూపించారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల నుంచి వేల రూపాయలు,లక్షలాది రూపాయలు డొనేషన్లు వసూలు చేస్తూ,కోట్లల్లో విద్యా వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన నన్ను చెల్లించకపోవడం దారుణం అన్నారు. గత ప్రభుత్వం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల భారీగా పన్నులు బకాయిలు ఉన్నా ఎలా యూనివర్సిటీ హోదా ఇచ్చిందో అర్థం కావడంలేదని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూనివర్సిటీ నుంచి పెండింగ్ బకాయిలను రాబట్టాలని లేనిచో యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరువురు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

కాపులకు 5 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

లక్కిరెడ్డిపల్లె,నవంబరు 30, ప్రభాతవార్త

కాపులకు 5శాతం రిజర్వేషన్గాతంలో చంద్రబాబునాయుడు ప్రవేపెట్టారు అయిన ఆమోదం పొందలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదించి కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని మండల నవ్యాంధ్ర కాపుబలిజ సంఘం అధ్యక్షుడు. కావళి ఆంజనేయులు తెలిపారు. శనివారం 2019లో తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన జీవోను కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి తొందరలో కాపు బలిజలకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వని కోరారు. రాజ్యసభలో బిజేపి ఎంపి జీవిఎల్ అడిగిన ప్రశ్నకు సమాదానం చెబుతూ ఆంధ్రప్రదేశ్లో కాపులకు 5 శాతం కల్పించడంలో కేంద్రప్రభుత్వం అనుమతి అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవ్వని ఆయన రాజ్యసభలో తెలియ జేశారని ఆయన గుర్తుకు చేశారు. డిశంబరు 22న కడపలో సమావేశానికి రెండు జిల్లాల బలిజ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అందరం కలిసిగట్టుగా వెళ్లి తెలుగుదేశం మంత్రులకు విన్నవించకుందామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యనమల విశ్వనాథ్, వెంకట కృష్ణయ్య వెంకటేశ్వర్లు సురేష్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు గొట్టివీడు హైస్కూల్ విద్యార్థి

గాలివీడు, నవంబర్ 30(ప్రభాతవార్త):

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎగువగొట్టివీడు జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.బాలగంగాధర్‌నాయుడు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-14 విభాగంలో పూతలపట్టులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. అంతకు మునుపు జరిగిన పోటీల్లో అంచెలంచెలుగా గ్రామీణ స్థాయి నుండి ముక్కావారిపల్లెలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై అక్కడ నుండి జాతీయ స్థాయికి ఎంపికవ్వడం గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయులు జి.వెంకట్రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నూలివీడులో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

గాలివీడు, నవంబర్ 30(ప్రభాతవార్త):

వానలోనూ నేతుల పెన్షన్లను లబ్దిదారులకు అందజేస్తున్నారు. డిసెంబర్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అనుకున్న విధంగానే శనివారం తెల్లవారుజాము నుంచే పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. వృద్ధులు, వితంతువులు, ఆయా వ్యాధుల చేత బాధింపబడే వారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ ముందస్తు ఏర్పాట్లు చేశారు. మండలంలో ఆయా గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పరిధిలోని నూలివీడు గ్రామంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతంరెడ్డి వెంకటశివారెడ్డి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లైఫ్‌టైమ్ సభ్యత్వం తీసుకొన్న రెడ్డిప్రసాద్

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :

సభ్యత్వం తీసుకొంటున్న రెడ్డిప్రసాద్

తెలుగుదేశం పార్టీ జీవితకాలం సభ్యత్వాన్ని కురవంకకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లే రెడ్డిప్రసాద్ స్వీకరించారు. శనివారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా సభ్యత్వాన్ని తీసుకొన్నారు. ఈ సందర్భంగా రెడ్డిప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల చూసి తాను టిడిపిలో రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకొన్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

ఎయిడ్స్‌పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ప్రిన్సిపాల్ బాలక్రిష్ణమూర్తి

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :

ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణమూర్తి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటురోగం కాదని అంటించుకునే వ్యాధి కావున నేటి యువత జాగ్రత్తగా ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ మహమ్మరికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని విద్యార్థులకు వివరించారు. సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ ఎయిడ్స్ పట్ల అవగాహన పొందాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి మాట్లాడుతూ యువత అందరూ ఏకమై ఎయిడ్స్‌ను తరమి కొట్టాలన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీడి మురళీధర్, సేగు రెడ్డప్పరెడ్డి,అధ్యాపకులు చంద్రమోహన్, పివి.రమణ, సురేంద్రరెడ్డి, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఇండస్ట్రియల్ శిక్షణలో విద్యార్థులు

బద్వేల్ అర్బన్ నవంబర్ 30 ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్ నందు వృత్తి విద్యా నైపుణ్యాలను విద్యార్థులకు పెంపొందించుటలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు బేరి సునీల్ కుమార్, వై. వాసుదేవరెడ్డి లు అలుపు లేకుండా తమ బోధనతో పాటు ఫీల్డ్ విజిట్స్ తరచుగా నిర్వహిస్తూ విద్యార్థులకు శిక్షణలో మరింత ఆసక్తిని పెంపొందిస్తున్నారు. ఇండస్ట్రియల్ విజిట్స్ లో భాగంగా శనివారం బద్వేల్ ఉప విద్యుత్ కేంద్రాన్ని 60 మంది నైన్త్, టెన్త్ విద్యార్థులతో సందర్శించడం జరిగింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థ జెన్కో, ట్రాన్స్కో మరియు డిస్ట్రిబ్యూషన్ అను మూడు విభాగాలుగా విభజించి తమ పనితీరును ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకునే విధానాన్ని సవివరంగా వివరించడం జరిగింది. విద్యార్థులు అందరిని సబ్ స్టేషన్ లోకి అనుమతించి ప్రతి డివైస్ ని, విడి భాగాల్ని చూపిస్తూ అవి పని చేసే తీరును, వాటిని వాడుకుని ప్రజలకు విద్యుత్ సౌకర్యం ఎలా అందించొచ్చో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థితో తమ ప్రశ్నల ద్వారా సమాధానం రాబట్టుతూ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. వృత్తి విద్యా నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ప్రయోజకులుగా తయారవ్వడానికి శిక్షణ దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.యం.

సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

కడప కలెక్టరేట్ నవంబర్ 30 ప్రభాతవార్త

కడప కలెక్టరేట్ కార్యాలయంలోని సభ భవనంలో శనివారం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతులను ఇచ్చేందుకు పౌరులు సుదూర ప్రాంతాల నుంచి ఉదయాన్నే లేచి వ్యయ ప్రయాసలతో సమస్యల పరిష్కారానికి వస్తున్నారన్నారు ప్రతి ఒక్కరి సమస్యకు సమయం కేటాయించి సమస్య పరిష్కారం కొరకు ఆయా శాఖలకు బదిలీ చేస్తుంటామని తెలిపారు. కానీ కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్య ధోరణితో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. కింది స్థాయిలోనే సమస్యను పరిష్కరించగలిగితే జిల్లాస్థాయిలో అర్జీలను ఇవ్వవలసిన అవసరం ఏముందని ఇప్పటికైనా ప్రతి ఒక్క అధికారి విధుల పట్ల అలసత్వం విడనాలన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు జిల్లాస్థాయిలో వందల కొద్ది వచ్చే అర్జీలను జిల్లా అధికారులు సమయం కేటాయించి అర్జిదారుల సమస్యలను విని అర్థం చేసుకొని మండల స్థాయి అధికారులకు బదిలీ చేస్తున్నామని కానీ మండల స్థాయి అధికారులకు వచ్చే ఐదు నుంచి పది అర్జీలను కూడా పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని ఇలాంటి అధికారులపై మేమో జారీచేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ శాఖల కు వచ్చే ఐదు నుంచి పది అర్జీలను కూడా పరిష్కారం చూప లేనప్పుడు మండల స్థాయి అధికారులుగా ఉండడం తగదన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలు ఎక్కువగా రెవిన్యూ సమస్యలపై వస్తుంటాయని తాసిల్దారులు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపించాలన్నారు ఒకవేళ పరిష్కారం కాని సమస్యలను ఎందుకు పరిష్కరించలేమో వివరంగా అర్జీదారునికి తెలపాలన్నారు అలాగే అప్పీలేట్ అధికారులను, పై స్థాయి అధికారుల వివరాలను కూడా అర్జీదారునికి తెలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారులపై ఉందన్నారు కడప జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించేటప్పుడు విధిగా అర్జిదారునికి తెలియజేసి అర్జిదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. కొంత మంది అధికారులు పీజీఆర్ఎస్ పై నిర్లక్ష్యంగా ఉన్నారని ఇకపై అధికారులలో మార్పు రాకపోతే కలెక్టర్ చెప్పినట్టు మెమో జారీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ పెన్షన్లతో సామాజిక భద్రత

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త :

ఎన్‌టిఆర్ భరోసాతో ప్రజలకు సామాజిక భద్రత అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు రూరల్ మండలంలో ఎమ్మెల్యే ఎన్‌టిఆర్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అవ్వా తాతలకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా రూ.1000లను పెంచి రూ.4వేలు పెన్షన్ ఇచ్చిన ఘనత కూడా ప్రభుత్వానిదే అన్నారు. ఈ పెన్షన్లతో దివ్యాంగులు, అవ్వా తాతలకు సామాజిక భద్రత ఏర్పడుతుందన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందతన్నారు. అదే విధంగా ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అధికారులు అవినీతికి పాల్పడకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టౌన్‌బ్యాంకు చైర్మెన్ విధ్యాసాగర్, కౌన్సిలర్ గాంధీ, నాయకులు బాలుస్వామి, జేసిబి వేణు, మధుసూదన్‌రెడ్డి, మోహన్, కౌన్సిలర్లు ఆర్‌కె.రామక్రిష్ణ తులసి, కరీముల్లా, గాంధీ, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా
విద్యార్థుల మానవహారం

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

ములకలచెరువు, నవంబర్ 30 ప్రభాతవార్త :

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం స్థానిక మూడురోడ్ల కూడలి నందు మావనహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం విభాగం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తులను ఎయిడ్స్ కేంద్రాల వద్ద చేర్పించి చికిత్సను నిర్మూలించవచ్చునని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తులను అంతరాని వారిగా చూడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అల్తాప్‌బాను, ఎన్ఎస్ఎస్ పిఓఎస్ శివరామయ్య, అధ్యాపకులు లక్ష్మినారాయణ, క్రిష్ణప్ప, నొమ్ములమ్మ, రాజవర్ధన్‌రెడ్డి, జయచంద్ర, కళావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకుంటే ఎయిడ్స్ వ్యాధి దూరం

వాల్మీకిపురం, నవంబరు 30 ప్రభాతవార్తః

జాగ్రత్తలు తీసుకుంటే హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయవచ్చునని ఆర్ఆర్ఎస్ సంస్థ ఓఆర్‌డబ్ల్యూ లతాంజలి, ఐసీటీసీ కౌన్సిలర్ లోకేష్ అన్నారు. శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆర్ఆర్ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది. దానికి నివారణ మందులు ఎలా వాడాలి, ప్రతి ఒక్కరు వైద్యపరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు వక్తలు అవగాహన కల్పించారు. అనంతరం పీవీసీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి మాట్లాడుతూ చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలోఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్‌కుమార్, అధ్యాపకులు పరమేశ్వరరెడ్డి, ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆర్ఆర్ఎస్ సంస్థ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కటారి హేమలత షీ దివ్య యోగా విద్యాలయం సందర్శన

పీలేరు,నవంబరు 30 ప్రభాతవార్తః

చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (చుడ) చైర్‌పర్సన్ శ్రీమతి కటారి హేమలతకు ఘన స్వాగతం పలికిన రాయల దంపతులు శనివారం చుడ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్తూరు మాజీ మేయర్ కటారి హేమలత పీలేరు పర్యటన సందర్భంగా పీలేరు చేరుకున్నప్పుడు ఘన స్వాగతం పలికిన యోగ గురువు, మాజీ జడ్పీటీసీ రాయల లక్ష్మీ సుధాకర్ దంపతులు కటారి హేమలత షీ దివ్య యోగ విద్యాలయాన్ని సందర్శించారు. కటారిమోహన్, అనురాధ దంపతులు అలాటే కటారి ప్రవీణ్ కుటుంబంతో వీరికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. షీ సంస్థ ద్వారా పాలేరు పరిసర ప్రాంత వాసులకు యోగాసేవలు అందిస్తున్నందుకు కటారి హేమలత రాయల దంపతులను ప్రశంసించారు.

నిత్యపూజేశ్వర కోనలో అపరిశుభ్రత తొలగింపు

సిద్ధవటం, నవంబర్ 30, ప్రభాతవార్త:

సిద్ధవటం మండలం, వంతాటిపల్లి గ్రామం లంకమల్ల అడవుల్లో వెలిసిన శ్రీ నిత్యపూజేశ్వర కోన పంచలింగాల గుడి, సన్నిధానం, వద్ద కార్తీక వారోత్సవాల్లో భాగంగా ఏర్పడిన అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి శనివారం పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది చంద్ర మాట్లాడుతూ ఎండోమెంట్ ఈవో మోహన్ రెడ్డి సూచనల మేరకు కార్తీక వారోత్సవాల్లో భాగంగా ఏర్పడిన అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి వన్యప్రాణులకు ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్ వంటి పదార్థాలు పూర్తిగా తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి వెంకటసుబ్బారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కాశినాయన, నవంబర్ 30 ప్రభాతవార్త

కాశీనాయన మండలం నరసాపురం ఆదర్శ పాఠశాలలో 7 , 8 ,9 వ తరగతులలోని ప్రతిభ కనబర్చిన ఎస్సీ ఎస్టీ విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలను శనివారం ఆంధ్ర ప్రగతి బ్యాంకు మేనేజర్ ఇంద్రాణి తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు విద్యా జ్యోతి పథకం కింద ఈ విద్యా సంవత్సరానికి ముగ్గురు విద్యార్థినులకు పంపిణీ చేసి, వారికి బ్యాంకు ఖాతాను తెరిచి బ్యాంకు ఖాతాలలో ఐదు వేల రూపాయలను జమ చెయ్యడం జరుగుతుందన్నారు. తమ శాఖ రూ .150 కోట్ల రూపాయలు నికర వ్యయాన్ని సాధించి అగ్ర గామిగా ఉందని తెలిపారు. విద్యార్థినులు తమ శాఖ వారు ఇచ్చిన డబ్బును ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు. ఖాతా దారులు తమ సేవలను అందించడంలో తమ బ్యాంకు ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, సౌజన్య, బ్యాంకు సిబ్బంది తిరుమల రాజు, ఝాన్సీ లక్ష్మి దేవి, అనితా, రాము, బ్యాంకు మిత్ర శిరీష పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారి శాలలో కార్తీక ముగింపు దీపోత్సవం

మైదుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:

కార్తీక మాసం ముగింపు సందర్భంగా చివరి రోజైన శనివారం మైదుకూరు అమ్మవారి శాల యందు ఆర్యవైశ్య మహిళలు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫెంగల్ ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షం
రైల్వే కోడూరులో అత్యధికంగా 8సెం.మీ వర్షం

రాజంపేట అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త:

ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో అన్నమయ్య జిల్లాలోని పలు మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. కొన్ని మండలాల్లో చెదురుమదురు వర్షం పడిన మరి కొన్ని మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే ఉంది. శనివారం ఉదయం నుంచి రాత్రి 7గంటల వరకు వివిధ మండలాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు అన్నమయ్య జిల్లాలో అత్యధికంగా రైల్వే కోడూరు మండలంలో 8సెంటి మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే ఓబుళవారి పల్లెలో 39 మిల్లీ మీటర్లు, చిట్వేలిలో 27.6, పుల్లంపేట 26, రాజంపేట 22, పీలేరు 27, కంభంవారి పల్లె 23.8, కలికిరి 21.8, పెనగలూరు 14.8, నందలూరు 12.8, రామాపురం 10.4, ములకలచెరువు, తంబళ్లపల్లె 10 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. పుదుచ్చేరి చెన్నైకి వంద కిలోమీటర్ల దూరంలో ఈ అర్ధరాత్రికి తీరం దాటనున్న నేపథ్యంలో రాత్రి దాదాపు అన్ని మండలాల్లో వర్షపాతం ఒక మోస్తరు నుంచి భారీగా నమోదు అయ్యే అవకాశం ఉంది.

హెచ్.ఐ.వి పై అవగాహన ప్రతిజ్ఞ

బ్రహ్మంగారి మఠం, నవంబర్ 30, ప్రభాతవార్త:

బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో శనివారం నాడు డిసెంబర్ ఒకటవ తేదీ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ యస్.కె వల్లి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ యూనిట్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం గురు స్వప్న విద్యార్థినీ విద్యార్థుల చేత హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై యువత.ప్రజలు అవగాహన కలిగి ఉండి ఆ మహమ్మారి వ్యాధి పైన సమాజంలోని తోటి వారికి అవగాహన కలిగించాలని హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి నివారణకు నిరంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కలిగిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ఆదరణ భావం కలిగి ఉండి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలాగా వారిపట్ల వివక్షత లేకుండా సేవలు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్,శారద, బాలసుబ్బయ్య, తులసి, కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రేకుల షెడ్లు తొలగించకపోతే చర్యలు తప్పవు

- కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ
- 15 రోజుల గడువులోపు తొలగించకపోతే మేమే తొలగిస్తాం

గాలివీడు, నవంబర్ 30(ప్రభాతవార్త):

ఆర్ అండ్ బీ స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను వెంటనే తొలగించకపోతే చర్యలు తప్పవని ఆక్రమణదారులను ఉద్దేశించి తహసీల్దార్ భాగ్యలతో హెచ్చరించారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సర్వే నెంబర్ 2266లో నాలుగు రోడ్ల కూడలి ఆక్రమణదారులకు నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం నోటీసులు అందించిన 15 రోజుల్లో ఆక్రమణలు తొలగించాలన్నారు. లేనిపక్షంలో పోలీసుల సహకారంతో ఆక్రమణలు తామే స్వయంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. అంతేగాక మండలంలోని ప్రభుత్వ భూముల్లో ఎవరైనా ఆక్రమణాలకు పాల్పడినా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులను తొలగించినట్లు నా దృష్టికి వచ్చిందని వెంటనే ఆయా స్థానాల్లో యధా విధిగా బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 30 ప్రభాత వార్త

పౌరులు తమ హక్కులను పొందాలని లక్కిరెడ్డిపల్లి మండలం తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కస్తూరిరాజు గారి పల్లి గ్రామపంచాయతీ హరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవం తాసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు మరియు జాతులు అత్యాచార నిరోధక చట్ట ప్రకారం ప్రతి నెల 30వ తేదీన దళిత గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని ఈ సమావేశంలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి సమస్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం పౌర హక్కులని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పైన ఉంటుందని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నిమ్నానా జాతులు వారిని అవమాన పరిస్తే ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని అన్నారు ఈ సమావేశంలో తాసిల్దార్ దృష్టికి భూ సమస్యలు ఉన్నాయని గ్రామ ప్రజలు దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ కస్తూరి రాజు గారి పల్లి హరిజనవాడలోని ద్వాక్రా గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని ప్రభుత్వం వారు మంచి గ్రూపులకు 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజశేఖర్ ఈవో పి ఆర్ డి ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, ఏ ఎస్ ఐ మస్తాన్, డిప్యూటీ తాసిల్దార్ హరి పసాద్ , సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొప్పల ప్రభాకర్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

పులివెందుల రూరల్, నవంబరు 30, ప్రభాతవార్త ః

బ్రాహ్మణపల్లెకు చెందిన కె.నారాయణ, రామలక్షమ్మ దంపతుల కుమారుడు, ఎన్‌యుఎంఎస్ గ్రూపు అధినేత కె.ప్రభాకర్‌రెడ్డికి ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. బిజినెస్ డెవలప్‌మెంట్, సోషియల్ సర్వీస్ విభాగాలలో వి.బాబు విజియన్ ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అడ్వైజరు చేతుల మీదుగా తమిళనాడులోని హోసూరు నందు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇందులో యూనివర్శిటీ వ్యక్తులు పాల్గొన్నారు. ఎంపికైన ప్రభాకర్‌రెడ్డిని పలువురు నిర్మాణ రంగ నిపుణులు, ఇంజినీర్లు, స్నేహితులు అభినందించారు.

పేద ప్రజల ఇళ్ల స్థలాలను దోచుకునే యత్నం

- అనుబంధ పత్రాలు ఉన్నప్పటికీ ఆక్రమించుకునే ప్రయత్నం

పులివెందుల రూరల్, నవంబరు 30, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టణ పరిధిలో పేద ప్రజల ఇళ్ల స్థలాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం అధికారికంగా అనుబంధ పత్రాలను అందజేసినప్పటికీ ఆ స్థలాలు మావి అంటూ బెదిరింపు ధోరణిలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయంలో అర్హులైన పేద ప్రజలకు సొంతింటి స్థలాలను అధికారికంగా అనుబంధ పత్రాలను అందజేయగా వాటికి సంబంధించిన స్థలంలో ప్రజలు హద్దులు ఏర్పాటు చేసుకుని భద్రపరుచుకున్నారు. అయితే కొందరు బడా నాయకులు ఆ స్థలాలు మావి అంటూ బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తూ హద్దులను చెరిపివేస్తూ బలవంతంగా ఆక్రమించే చర్యలు జరుగుతున్నాయని, దయచేసి అధికారులు ఈ విషయమై దృష్టి సారించి ప్రభుత్వం అందించిన స్థలాన్ని పరుల పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

మైదుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:

మైదుకూరు మండలం తువ్వపల్లి గ్రామపంచాయతీ తువ్వపల్లి క్రాస్ రోడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో "విద్యా జ్యోతి" కార్యక్రమంలో భాగంగా విద్యాసామాగ్రిని ఉచితం గా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుంకులవారిపల్లె మండల కాంప్లెక్స్ సెక్రెటరీ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదువుకోవాలని అంతేకాకుండా విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సేవాభావం అలవర్చుకోని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు చలమయ్య చదువులు వలన కలిగే ప్రయోజనాలు మరియు ఉపయోగాలను విద్యార్థులకు పాటల రూపంలో చక్కగా పాడి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారి, వాగ్దాదం శివ శంకర్,పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

ఫోక్‌డాన్స్‌లో జ్ఞానాంబిక విద్యార్థులు ప్రతిభ

మదనపల్లి క్రైమ్, నవంబర్ 30 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి లో జరిగిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్, నెహ్రూ యువకేంద్ర డిపార్ట్మెంట్ అఫ్ యూత్ అఫైర్స్ వారి సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించిన గ్రూప్ ఫోక్ డాన్స్‌లో శ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాల విద్యార్తినులు ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ గురు ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజులుగా రాయచోటిలో జరిగిన బంజారా డాన్స్ కు మొదటి బహుమతి, కోయ డాన్స్ కు రెండవ బహుమతి లభించినది. వీరికి మొదటి బహుమతి కి 7000/ రెండవ బహుమతి 5000/ ఇవ్వడము జరిగినది. వీరిని కళాశాల కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ ఎస్ రమా దేవి, డాన్స్ మాస్టర్ సురేష్ వీరిని అభినందించారు. ప్రతిభ చాటున వీరిద్దరిని సౌజన్యం పోటీలకు ఎంపిక చేసినట్లు కరస్పాండెంట్ తెలిపారు.

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల
ప్రజలకు అవగాహన అవసరం

పీలేరు నవంబర్ 30 ప్రభాతవార్త ః

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల ప్రజలందరికీ అవగాహన చాలా అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎన్.సి.సి క్యాడెట్లకు, విద్యార్థులకు ఉందన్నారు. అలాగే ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో ప్రతి విద్యార్థీ తన పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎన్.సి.సి అసోసియేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. వెంకట రమణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో తొలి వరుసలో ఉందని తెలియజేశారు. విలువలతో కూడిన సామాజిక ప్రవర్తనతో ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి అమ్మాజీ, ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నివారణ, చికిత్సలపై విశ్లేషణాత్మక సమాచారం అందించారు. కార్యక్రమం అనంతరం, ఎన్‌సీసీ క్యాడెట్లు పీలేరు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ, ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి ప్రమాదాలు, అపోహలు వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు.

కస్తూరిబా బాలికల పాఠశాలకు
గ్యాస్ స్టవ్ వితరణ

ఖాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలంలోని కస్తూరిబా గాంధి బాలికా విద్యాలయంనకు సమారిటన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్యాస్ స్టవ్‌ను అందించడం జరిగింది. ఈ సంధర్భంగా ఇంచార్జి ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ మా పాఠశాలకు సంబంధించి గ్యాస్ స్టవ్ లేక ఇబ్బంది పడుతున్న విశయాన్ని మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌కు తెలియజేయగా, వారు సమారిటన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు భరత్ కుమార్ మంచి మనసుతో గ్యాస్ స్టవ్ పాఠశాలకు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ మేము చదువుకునే రోజుల్లో సేవా కార్యక్రమాల పట్ల ఆకర్శితులై, జీవితంలో స్థిరపడ్డాక మేము, మా మిత్ర బృందం కలిసి సమారిటన్ అనే సేవా సంస్థ ఏర్పాటుచేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ముఖ్యంగా ఆటలలో, చదువుకొనుటకు ఇబ్బందిపడే విధ్యార్థులు ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే వారికి మా వంతు సహా